

# అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

మంగళవారం 22 ఏప్రిల్ 2025 పేజీలు : 04


## యూపీ సీఎంకు ధర్మవరం పట్టు వస్త్రం, నిమ్మలకుంట తోలుబొమ్మను బహూకరించిన మంత్రి సత్య కుమార్ యాదవ్





యూపీ సీఎంకు ధర్మవరం పట్టు వస్త్రం, నిమ్మలకుంట తోలుబొమ్మను బహూకరిస్తున్న దృశ్యం

**అనంతపురం,ఏప్రిల్ 22 ప్రభాతవార్త బ్యూరో**

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రసిద్ధిగాంచిన ధర్మవరం పట్టు వస్త్రం, నిమ్మలకుంట తోలుబొమ్మను బహూకరించారు. ఉత్తరప్రదేశ్ పర్యటనలో భాగంగా మంత్రివర్యులు సోమవారం యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రాతినిధ్యం వహిస్తున్న ధర్మవరం నియోజకవర్గానికి సంబంధించిన ధర్మవరం పట్టు వస్త్రాన్ని, నిమ్మలకుంట కళాకారులు రూపొందించిన శ్రీ కృష్ణుని తొలుబొమ్మను ఆయనకు బహూకరించి, ధర్మవరం పట్టు గురించి, నిమ్మలకుంట తోలుబొమ్మల విశిష్టత గురించి ఆయనకు వివరించారు. యోగి ఆదిత్యనాథ్ గారు సత్యకుమార్ ని సాదరంగా ఆహ్వానించి మథుర శ్రీకృష్ణుడి ప్రతిమను బహూకరించారు. అనంతరం ఇరువురు దేశ, రాష్ట్ర రాజకీయాలు, ప్రభుత్వ పథకాల అమలు, పార్టీ సంస్థాగత అంశాల గురించి చర్చించారు. తిరుమల శ్రీవారి దర్శనం చేసుకోవాలని, అలాగే ధర్మవరం నియోజకవర్గాన్ని సందర్శించాలని మంత్రి సత్యకుమార్ ప్రత్యేకంగా సీఎం యోగి ఆదిత్యనాథ్ ని కోరగా దానికి ఆయన సానుకూలంగా స్పందించారు.

## కూటమి ప్రభుత్వం మాటలు కాదు చేతల ప్రభుత్వం

- రాష్ట్రచరిత్రలో 1.80 లక్షల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుంది - చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన డిఎస్సీ అభ్యర్థులు



డీఎస్సీ అభ్యర్థులతో మంత్రి సవితమ్మ మాట్లాడుతున్న దృశ్యం

**సోమందేపల్లి ఏప్రిల్21 ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని ఇది చేతుల ప్రభుత్వం అని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జోలి శాఖ మాత్యులు సవితమ్మ తెలిపారు. సోమందేపల్లి మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రపటం కు డీఎస్సీ అభ్యర్థులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ విద్యా రంగంలో అనేక సంస్థలకు మంత్రి లోకేష్ స్వీకారం చుట్టా రన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారని,ఈ విద్యా సంవత్సరంకు ముందుగానే డీఎస్సీ నిర్వహించి 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామన్నారు.డీఎస్సీ అంటే చంద్రబాబు,చంద్రబాబు అంటే డిఎస్సీ .అని రాష్ట్ర చరిత్రలో 1.80 లక్షల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి తొలి సంతకం చేశారని తెలిపారు .గత వైసీపీ ప్రభుత్వంలో ఎన్నికలకు మూడు నెలల ముందు డీఎస్సీ నోటిఫికేషన్ అంటూ హడావిడి చేసి నిరుద్యోగులను దగా చేశారన్నారు. ఇప్పటికే 26 జిల్లాల్లోనూ ఉచిత డిఎస్సి కోచింగ్ సెంటర్లు నిర్వహించామని తెలిపారు. ఉపాధ్యాయులకు కౌన్సిలింగ్ విధానం తెచ్చింది కూడా టిడిపి ప్రభుత్వమని, వైసీపీ ప్రభుత్వంలో ఉపాధ్యాయులను బార్లు, బ్రాందీ షాపుల దగ్గర కాపలా పెట్టారని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్సీ అభ్యర్థులు, హిందూపురం పార్లమెంటు టిడిపి కార్యవర్గ సభ్యులు నీరు గంటి చంద్రశేఖర్ పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. పంచాయతీ వారిగా సమీక్ష.... మండలంలోని మాగే చెరువు, జూలకుంట, కేతగాని చెరువు, ఈదుల బలాపురం పంచాయతీలకు చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలతో గ్రామంలో నెలకొన్న సమస్యలపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పంచాయతీల వారు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకురాగా అధికారులతో మాట్లాడి త్వరగా పరిష్కరిస్తానని మంత్రి తెలిపారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. పార్టీ ఆదేశానుసారం అన్ని కమిటీలను త్వరగా పూర్తి చేయాలని, నాయకులు కార్యకర్తలు సమిష్టిగా పని చేయాలని కోరారు.



పంచాయతీల వారి సమస్యల పరిష్కారంలో మాట్లాడుతున్న మంత్రి సవిత

## టిడిపి నేత కెఎం.జకీవుల్లా అంత్యక్రియలకు తరలి వచ్చిన నాయకులు, కార్యకర్తలు

- మంత్రి సవిత, ఎంపి బికె, పలువురు ఎమ్మెల్యేలు ఘనంగా నివాళులు - మాజీ ఎంపి కెఎం.సైఫుల్లా ఇతర కుటుంబ సభ్యులను ఓదార్చిన నేతలు - ముస్లిం స్మశాన వాటికలో అంత్యక్రియలు పూర్తి









కెఎం.జకీవుల్లా మృతదేహం వద్ద నివాలులు అర్పిస్తున్న మంత్రి, ఎంపి, ఎమ్మెల్యేలు

**అనంతపురం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం టిడిపి నేత మాజీ రాజ్య సభ సభ్యుడు కెఎం.సైఫుల్లా కుమారుడు కెఎం.జకీవుల్లా అంత్యక్రియలకు పెద్ద ఎత్తున టిడిపి నేతలు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి నివాళులు అర్పించారు. రామ్‌నగర్‌లోని మాజీ ఎంపి సైఫుల్లా నివాసానికి టిడిపితోపాటు వైసిపి నాయకులు కూడా తరలివచ్చి కెఎం.జకీవుల్లా మృతదేహం వద్ద నివాళులు అర్పించారు. రాష్ట్ర మంత్రి సవిత హిందూపురం ఎంపి బికె.పార్థసారధి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, పరిటాల సునీత, జెసి ప్రభాకర్‌రెడ్డి, పల్లె సింధూర రెడ్డి, దగ్గుపాటి ప్రసాద్, రాష్ట్ర ముతవల్లి అసోషియేషన్ అధ్యక్షులు కెఎం.షకీల్ షఫి, ఆయన తండ్రి కెఎం.షఫీవుల్లా తదితర బంధువులు కూడా కెఎం.జకీవుల్లా మృతదేహానికి నివాళులు అర్పించారు. టౌన్ బ్యాంక్ అధ్యక్షులు జెఎల్.మురళీధర్, టిడిపి నేతలు గడ్డం సుబ్రహ్మణ్యం, జయరామ్ నాయుడు, ఆలం నరసనాయుడు, రాయల్ మురళీ, సరిపూటి రమణ, బుగ్గయ్యచౌదరి, ఆదినారాయణ, తదితర టిడిపి నాయకులు కెఎం.జకీవుల్లా మృతదేహం వద్ద నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మాజీ రాజ్య సభ సభ్యుడు కె.ఎం.సైఫుల్లాను కూడా ఓదార్చి ధైర్యం చెప్పాడు. అదే విధంగా వైఎస్ఆర్‌సిపికి చెందిన మాజీ ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, వై.విశ్వేశ్వర్‌రెడ్డి తదితర నాయకులు కూడా మాజీ ఎ ంపి సైఫుల్లా ఇంటికి వెళ్లి కె.ఎం.జకీవుల్లా మృతదేహం వద్ద నివాళులు అర్పించారు. ఇదే సమయంలో మాజీ ఎంపి కె.ఎం.సైఫుల్లా ఇంటి వద్దకు నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి అభిమానులు తరలివచ్చారు. కెఎం.జకీవుల్లా మృతదేహానికి టిడిపి నేతలు ప్రత్యేకంగా టిడిపి జెండాను కప్పి నివాళులు అర్పించారు. కెఎం.జకీవుల్లా ఇంటి వద్ద నుంచి కలెక్టర్ ఆఫీస్ సమీపంలోని ముస్లింల స్మశాన యాత్ర వరకు అంతిమ యాత్రను నిర్వహించారు. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ తదితరులు పాడె మోయడం విశేషం. ముస్లిం సాంప్రదాయ పద్ధతుల్లో ముస్లిం స్మశాన వాటికలో జరిగిన టిడిపి నాయకుడు కె.ఎం.జకీవుల్లా అంత్యక్రియలకు భారీగా నాయకులు, కార్యకర్తలు అభిమానులు తరలివచ్చారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా నేతలు మాట్లాడుతూ.. కెఎం.జకీవుల్లా అకస్మాత్తుగా మృతి చెందడం బాధాకరం, పార్టీ కోసం జకీవుల్లా కుటుంబం ఎంతో చేసింది. గత ఎన్నికల్లో జకీవుల్లా అనంతపురం అర్బన్‌లో తిరిగి సీఎంగా చంద్రబాబును చూడాలని సైనికునిగా పని చేసినట్లు వారు తెలిపారు. కర్నూలు జిల్లా డోన్‌కు ఇన్‌చార్జ్‌గా ఉంటూ టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా పని చేశారన్నారు. కెఎం.జకీవుల్లా పార్టీకి చేసిన సేవలను గుర్తు పెట్టుకుంటామని చెబుతూ కెఎం.జకీవుల్లా కుటుంబ సభ్యులను నేతలు ఓదార్చారు.



### మాజీ ఎమ్మెల్యే చేసిన నిర్వాకానికి

# మేము ఇబ్బందులు పడుతున్నాం

- ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎమ్మెల్యే పరిటాల సునీతతో రైతుల ఆవేదన
- ఎయిర్ పోర్ట్ నిర్మిస్తే విలువైన భూములు కోల్పోతామన్న రైతులు
- రైతుల సమస్యలను కలెక్టర్‌తో కలిసి ఓపికగా విన్న సునీత
- ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తామని ఎమ్మెల్యే సునీత హామీ






ప్రజా సమస్యలపై అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

**రాప్తాడు, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

మాజీ ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి చేసిన నిర్వాకానికి తాము బ్యాంకు రుణాలు రెన్యూవల్ చేసుకోలేక ఇబ్బంది పడుతున్నామని పలువురు రైతులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎమ్మెల్యే పరిటాల సునీత, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. రాప్తాడు మండల పరిధిలోని ప్రసన్నాయనపల్లి గ్రామం వద్దనున్న ఆర్.జె.సి కల్యాణ మండపంలో రాప్తాడు నియోజకవర్గ స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్‌తో కలిసి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పాల్గొని ప్రజల నుంచి 407 అర్జీలను స్వీకరించారు. ఇందులో ప్రధానంగా తలుపూరు దగ్గర ఎయిర్ పోర్టు నిర్మిస్తే విలువైన భూములు కోల్పోతామని రైతులు కలెక్టర్ ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకువచ్చారు. అయితే వీటిపై అన్ని అంశాలు పరిశీలించిన తర్వాత నిర్ణయం ఉంటుందని ఇప్పటికైతే ప్రభుత్వం అలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. వంకపోరంబోకులో నిర్మించుకున్న ఇళ్లకు పట్టాలు ఇవ్వమని అనంతపురం శివారు కాలనీ వాసులు విన్నవించారు. హంద్రీ నీవా కాలువ లైనింగ్ వద్దని ఆత్మకూరు మండలం సిద్దరాంపురం రైతులు విన్నవించగా, తోపుదుర్తి రిజర్వాయర్ నిర్మిస్తామని భూసేకరణ పేరుతో 150మంది రైతులనుంచి సుమారు 720ఎకరాల భూముల్ని ఆన్ లైన్‌లో హోల్డ్‌లో ఉంచారని, ఈ పొలాలపై గతంలో రుణాలు పొందామని, రెన్యూవల్‌కి వెళితే బ్యాంకు అధికారులు నిరాకరిస్తున్నారు. పొలాలు ఆన్ లైన్ లో కనిపించక రెన్యూవల్ చేసుకోలేక ఇబ్బందిపడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అ భూముల్ని హోల్డ్ లో నుంచి తీసివేయాలని రైతుల కోరగా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. మూడు మండలాలలో విద్యుత్ ట్రాన్స్‌ఫర్మర్స్ ఇస్తున్నారు. మెటీరియల్ కండక్టర్ ఇవ్వాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ.. రాప్తాడులో ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించినందుకు కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. భూ సమస్యలు, నీటి సమస్యలు, పింఛన్ కావాలని, ఇండ్ల పట్టాలు, రేషన్ కార్డులు, ఇండ్లు కావాలని, ఇలా పలు రకాల సమస్యలతో అర్జీదారులు వచ్చారని, వాటిని జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడి కొన్ని సమస్యలను పరిష్కరించే విధంగా ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, అలాగే మిగిలిన సమస్యలను కూడా త్వరితగతిన పూర్తి చేసేందుకు జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే జిల్లా కలెక్టర్ వచ్చిన ప్రతి అర్జీదారులతో ఓపికతో సావధానంగా వినడం జరిగిందని, అలాగే అనంతపురం జిల్లాలో మండల స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా అభినందించదగ్గ విషయమని తెలిపారు. జిల్లా కేంద్రానికి గ్రామాలలో, మారుమూల పల్లెల ప్రాంతాల నిరుపేద ప్రజలకు వారి సమస్యలను తెలియజేయుటకు వ్యయప్రయాసలు పడి వస్తున్నారనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఏ మండలాల పరిధిలో ఉన్న సమస్యలను ఆ మండలాలలో తెలియజేసే విధంగా ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, తద్వారా పేద ప్రజలు వారి సమస్యలను తెలియజేసేందుకు మంచి అవకాశం కల్పించడం జరిగిందన్నారు. అలాగే రెవెన్యూ, ఇతర శాఖల సంబంధించి నపలు రకాల సమస్యలను ఈ నియోజకవర్గ ప్రజలు జిల్లా కలెక్టర్ తెలియజేయడం జరిగిందని, వారు ఈ సమస్యలను ప్రభుత్వం, జిల్లా అధికారులతో చర్చించి వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు.


ఉపాధి హామీ కింద వేతనదారులు అందరూ పనులకు హాజరయ్యేలా చూడాలి

డీఎస్సీ అభ్యర్థులు,మెగా డీఎస్సీ నిరుద్యోగులకు వరం..! ఎమ్మెల్యే రాజు

లక్ష్య, చిత్తశుద్ధితోనే మంచి జీవితం

నిరుపేదలకు గొప్ప వరం సీఎం సహాయ నిధి..! 4 >>

రాయలసీమ ఉద్యమానికి సోషల్ మీడియా వేదికగా స్పందించాలి

మాకేదైనా జరిగితే ఆ ముగ్గురిదే బాధ్యత

పదో తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం పెరిగేనా..? 3లో


## విఐపి సిఫార్స్ లేఖలు, ఉన్నతాధికారుల డిఓ లెటర్లపై సరైన చర్యలు తీసుకోవాలి





మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, హాజరైన అధికారులు

**అనంతపురం కలెక్టరేట్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

విఐపి సిఫార్స్ లేఖలు, ఉన్నతాధికారుల డిఓ లెటర్లపై సరైన విధమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో పెండింగ్‌లో వున్న విఐపి సిఫార్సులు, విజ్ఞతలు, ఉన్నతాధికారుల డిఓ లెటర్లు, తదితర అంశాలపై ఆయా శాఖల జిల్లా అధికారులతో జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విఐపి సిఫార్స్ లేఖలు, ఉన్నతాధికారుల డిఓ లెటర్లు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బొమ్మనహాల్ మండలం నేమకల్లు గ్రామంలో పర్యటించి ఇచ్చిన హామీలు, మంత్రి నారా లోకేష్ పాదయాత్ర హామీలు, తదితర వాటికి సంబంధించి సామరస్యంగా, నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని, అందుకు సంబంధించిన ఎప్పటికప్పుడు అప్‌డేట్‌లను తెలియచేయాలని ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. ఉన్నతాధికారులకు పంపించాల్సినవి వెంటనే పంపించాలన్నారు. ఇందులో ఏమైనా సున్నితమైన సమస్యలు వుంటే తనకు తెలియచేయాలలని సమస్యల పరిష్కారంలో నిబంధనలు పాటించాలన్నారు. జిల్లా అధికారులు పారదర్శకత, వృత్తి నైపుణ్యంతో పని చేయాలన్నారు. మెగా డిఎస్‌సి నోటిఫికేషన్ వచ్చిందని, దీనికి సంబంధించి ముందుకు తీసుకెళ్లేందుకు తగిన చర్యలు తీసుకోవాలని డిఈఓని ఆదేశించారు. నియోజకవర్గ వారిగా డెవలప్‌మెంట్ ప్లాన్‌ను తయారు చేయాలన్నారు. వేసవి నేపథ్యంలో చలివేంద్రాలను అవసరమైన చోట ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని, శాశ్వత ఆర్ఓ వాటర్ సౌకర్యం కల్పించాలని కలెక్టర్ తెలియచేశారు. ఈ సమావేశంలో సిపిఓ అశోక్‌కుమార్, నగరపాలక సంస్థ కమీషనర్ బాలరాజు, పశు సంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, డిపిఓ నాగరాజునాయుడు, జెడ్‌పి సిఇఓ రామచంద్రారెడ్డి, సర్వే ఏడి రూప్ల నాయక్, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, డిఈఓ ప్రసాద్‌బాబు, డిటిసి వీర్రాజు, డిఎంహెచ్ఓ డాక్టర్ ఈబి.దేవి, జిల్లా సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, డిసిహెచ్ఎస్ డాక్టర్ పాల్ రవికుమార్, ఎన్‌టిఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కిరణ్ కుమార్‌రెడ్డి, జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, డ్వామా పిడి సలీంబాష, ఏపిఎస్‌పిడిసిఎల్ ఎస్‌సి శేషాద్రిశేఖర్, సివిల్ సప్లై డిఎం రమేష్‌రెడ్డి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ రామసుబ్బారెడ్డి, జిల్లా రిజిస్టర్ భార్గవ్, స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాప్‌రెడ్డి, బిసి కార్పోరేషన్ ఇడి సుబ్రమణ్యం, డిసిఓ అరుణకుమారి, హౌసింగ్ పిడి శైలజ, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూకొఠారి, పిఆర్ ఎస్ఇ జహీర్‌అస్లాం, జిల్లా టూరిజం అధికారి జయకుమార్‌బాబు, హెచ్ఎల్‌సి ఎస్ఇ రాజశేఖర్, మైన్స్ డిడి వెంకటేశ్వరరావు, జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి ప్రతాప్‌రెడ్డి, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, ఎన్ఐసి డిఐఓ రవిశంకర్, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యాలకు అనుగుణంగా పని చేయండి

**శ్రీసత్యసాయి జిల్లా, ఏప్రిల్ 21, ప్రభాతవార్త ప్రతినిధి:**

నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా సంబంధిత అధికారులు పని చేసి సత్ఫలితాలుసాధించాలని శ్రీ సత్యసాయిజిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి 304అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ విజయసారథి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి,పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, డి ఆర్ డి ఏ పిడి నరసయ్య వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులు సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' లో వచ్చే ప్రతి అర్జీకి అర్థవంతమైన సమాధానం ఇస్తూ త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన వినుతులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని శాఖలు హెచ్ఓడిఎస్ నెలవారీ కార్యాచరణ ప్రణాళిక నివేదికలు ఇప్పటికే సిద్ధం చేయబడ్డాయి. నెలవారీ కార్యాచరణ పాయింట్ నివేదికలు ఇప్పటికే లక్ష్యాలను నిర్దేశించాయని ఆ లక్ష్యాలను సాధించడంలో ఏవైనా సమస్యలు ఉంటే, ఆయా శాఖలకు సంబంధించిన విజయవాడ లో ఉన్న ఉన్నతాధికారులకు తెలియజేసి సమస్యలు పరిష్కరించవలసిందిగా తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు పాఠశాల శాఖ విద్యా ఆధ్వర్యంలోఈ నెల 23వ తేదీలోపు నమోదు డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించండి. 5+ సంవత్సరాల వయస్సు గల పిల్లలను పాఠశాలల్లో చేర్పించండి. జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటించినప్పుడు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలపై సమగ్ర నివేదికలు రేపటి లోపల సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆదేశించారు. తీశిలి విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి, తద్వారా వారు ప్రైవేట్ పాఠశాలల్లో ప్రవేశం పొందవచ్చు. ఈ కార్యక్రమంలో పట్టు పరిశ్రమ శాఖ పిడి పద్మావతి, ఎపిఎంఐపి పిడి సుదర్శన్, సిపిఓ విజయ్ కుమార్, ల్యాండ్ సర్వే తిదీ విజయశాంతి భాయ్, ఎల్‌డిఎం రమణ కుమార్, ఉద్యానవన శాఖ చంద్రశేఖర్, మత్స్యశాఖ చంద్రశేఖర్ రెడ్డి, డిసిహెచ్ఓ తిపేంద్ర నాయక్, గిరిజన సంక్షేమ అధికారి మోహన్ రావు, సాంఘిక సంక్షేమ శాఖ ప్రతినిధి, హ్యాండ్లూమ్స్ మరియు టెక్స్టైల్స్ శాఖ అధికారి రామకృష్ణ ఆర్డబ్ల్యూఎస్ ఎస్సి ఈ మల్లికార్జునయ్య, జెడ్ ఎమ్ సహాని సోని, గ్రామ వార్డు సచివాలయం నోడల్ ఆఫీసర్, సుధాకర్ రెడ్డి, డి ఎం అండ్ హెచ్ ఓ, ఫిరోజ్ బేగం , ఐసిడిఎస్‌పిడి ప్రతినిధి, స్కిల్ డెవలప్మెంట్ అధికారి హరి కిరణ్, ఎస్ సి పి ఆర్ మురళి, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి సహదేవ, ఆర్ అండ్ బి ఎస్ సి ఈ సంజీవయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

02ATP27_02ATP27.qxd 21-04-2025 PM 10:10 Page 1



# వక్ఫ్ బోర్డు సవరణ చట్టం బిల్లుకు వ్యతిరేకంగా ముస్లింలు ర్యాలీ

**ముస్లింల ర్యాలీకి సంఘీభావం తెలిపిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ**

కంబదూరు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త



అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వక్ఫ్ బోర్డ్ సవరణ చట్టం బిల్లుకు వ్యతిరేకంగా కంబదూరు మండల కేంద్రంలో సోమవారం ముస్లిం సోదరులు నల్ల బ్యాడ్జీలు ధరించి ,జాతీయ జెండా చేత బట్టి శాంతియుతంగా భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు .అంతకు ముందు ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలోని అంబేద్కర్ సర్కిల్ కు ముస్లిం సోదరులంతా చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం అక్కడ నుండి భారీ ర్యాలీగా పాత పోస్ట్ ఆఫీస్ మీదుగా తహసిల్దార్ కార్యాలయం వద్దకు చేరుకొని తహసిల్దార్ బాలకిషన్ కు తగు డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ ర్యాలీకి మండలకన్వీనర్ హనుమంతరాయుడు ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు మద్దతుపలికారు. అనంతరం పలువురు ముస్లిం సోదరులు మాట్లాడుతూ వక్ఫ్ సవరణ చట్టం అనేది రాజ్యాంగం హామీ ఇచ్చిన ప్రాథమిక హక్కులను ఉల్లంఘించడమే కాకుండా మైనార్టీల మతపరమైన హక్కులకు ఉప్పు కలిగిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కావున తక్షణమే వక్ఫ్ బోర్డు సవరణ చట్ట బిల్లును కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ర్యాలీలో పలు ముస్లిం మైనారిటీ సంఘాలు పాల్గొన్నాయి.

# ఇద్దరు ఈసీలతో ఉపాధి హామీ...?

**- ట్రాన్స్ఫర్‌లో బెలుగుప్ప నుండి ఈసీ జయలక్ష్మీ వచ్చిన చేర్చుకోని అధికారులు**

**- పాత ఈసీ జయప్రకాష్‌ను రిలీవ్ చేయని అధికారులు**

బ్రహ్మసముద్రం ఏప్రిల్ 21 ప్రభాతవార్త



మండల ప్రజా పరిషత్ కార్యాలయం దృశ్యం

బ్రహ్మసముద్రం మండలం ఉపాధి హామీ పథకం కార్యాలయంలో ఇద్దరు ఈసీలతో నిర్వహించుకుంటున్న అధికారులు ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఈసీ జయప్రకాష్ జనరల్ ట్రాన్స్ఫర్లలో కనేకల్ మండల ఈసీగా ట్రాన్స్ఫర్ కావడంతో బెలుగుప్ప నుండి ఈసీ జయలక్ష్మి బ్రహ్మసముద్రం మండల ఈసీ గా బదిలీలలో భాగంగా ఇక్కడకు 8 4 2025 తేదీన అపాయింట్మెంట్ ఆర్డర్ తీసుకొని వచ్చి జాయిన్ అయినా ఈసీ జయలక్ష్మి నీ ఇప్పటివరకు విధులలోకి జాయిన్ చేసుకోకుండా గతంలో ఇక్కడ పనిచేస్తున్న ఈసీ జయప్రకాష్ ను రిలీవ్ చేయకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు అన్న విమర్శలు వినిపిస్తున్నాయి ఇక్కడే ఉండాలని ఒకరు ఇక్కడికి రాకూడదని ఒకరు రాజకీయ కోణంలో ముందుకు సాగుతుండటంతో ఉపాధి హామీ కార్యాలయంలో గత సంవత్సరం నుండి రెగ్యులర్ ఏపీవో లేక ఇన్చార్జిలతోనే పాలన సాగిస్తున్నారు అన్న విమర్శలు వినిపిస్తున్నాయి ఎవరు ఉంటారు ఎవరు పోతారు అన్న కోణంలో ఉపాధి హామీలో పనులు నత్తనడకన సాగుతున్నాయి ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఉపాధి హామీని గాడిలో పెడతారా వేచి చూడాలి

# ఘనంగా కువ్వాడమ్మ జాతర

బ్రహ్మసముద్రం ఏప్రిల్ 21 ప్రభాతవార్త



అమ్మవారి ఊరేగింపు దృశ్యం

మండల పరిధి లోని గోంచిరెడ్డిపల్లి గ్రామము నందు కువ్వాడమ్మ జాతర ఘనంగా నిర్వహించారు. ఉదయం కువ్వాడమ్మ అమ్మ వారి ప్రతిమను ట్రాక్టర్ నందు విశేష పూలతో అలంకరించి పురవీధుల గుండా ఊరేగించారు అనంతరం సాయత్రం. అమ్మావారిని తేరునందు ఊరేగించారు చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు. అమ్మవారి జాతరను తిలకించటానికి బారిసంఖ్యలో హాజరై అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించి అమ్మవారిమొక్కులు తీర్చుకొన్నారు.

# నాటు సారా ఊట ధ్వంసం

కంబదూరు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త




సారా బెల్లపు ఊటను ధ్వంసం చేస్తున్న ఎక్సైజ్ పోలీసులు

మండల కేంద్రంలోని గ్రామ శివారు వంక ప్రాంతాలలో నాటు సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 200 లీటర్ల బెల్లపు ఊటను ఎక్సైజ్ సీఐ సునీల్ కుమార్ సిబ్బందితో కలిసి సోమవారం ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవోదయము 2.0 కార్యక్రమంలో భాగంగా ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు దాడులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఒక వ్యక్తిపై కూడ కేసు నమోదు చేసినట్లు ఆయన వెల్లడించారు.

# బెట్టింగ్, మత్తు పదార్ధాలకు బానిసై జీవితాన్ని నాశనం చేసుకోవద్దు.

**ఆన్లైన్ బెట్టింగులు, గంగజాయి పై తల్లిదండ్రులు నిఘా ఉంచాలి.... సీఐ యువరాజ్**

కళ్యాణదుర్గం టౌన్, ఏప్రిల్ 21 ప్రబాతవార్త:



సీఐ యువరాజ్ ఫైల్‌ఫోటో

నియోజకవర్గంలో యువత ఆన్లైన్ బెట్టింగ్, క్రికెట్ బెట్టింగ్, మట్కా, గంజాయి, ఇతర మత్తు పానియాలలై యువత బానిసై ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోద్దని పట్టణ సీఐ యువరాజ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ యువత ఎక్కువగా ఆన్లైన్ బెట్టింగ్‌లకు పాల్పడుతూ ఈజీగా డబ్బులు వస్తాయనే ఆశతో లక్షల రూపాయలు బెట్టింగ్‌లో పోగోట్టుకొంటున్నారన్నారు. అలాంటి పరిస్థితి కళ్యాణదుర్గంలో రాకూడదని దీనికి ప్రతి ఒక్కరూ కంకణ బద్దుడై వుండాలన్నారు. అలాగే సీటి కల్చర్‌లో గంజాయి కి యువత ఎక్కువగా బానిసై అనేక వ్యాధులకు గురిఅవుతూ ప్రాణాలను తీసుకుంటున్నారన్నారు. అలాంటి సంఘటన అనేకచోట్ల అలాంటి సంఘటనలు జగరకుండా ఉండటానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు వారి పిల్లలు స్మార్ట్ మొబైల్ ద్వారా ఏమేమి చేస్తున్నారో వారిపై నిఘా ఉంచాలని, ఇలా బెట్టింగ్ ఇతర గంజాయి వ్యసనానికి పాల్పడితే అలాంటి వారిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తే వారికి కౌన్సిలింగ్ ఇచ్చి వారికి వాటి గురించి అవగాహన కల్పిస్తామన్నారు. నిన్నటి రోజు హిందూపురంలో ఓ యువకుడు బెట్టింగ్ భూతానికి భలై పోయాడని అలా ఎవ్వరూ కూడా తమ పిల్లను కోల్పొవద్దని తెలిపారు. ఎవరైనా ఇలాంటి వాటికి బానిసలై వుంటే వారిని పోలీస్‌స్టేషన్‌కు సమాచారం తెలిపితే వారికి కౌన్సిలింగ్ ఇస్తామన్నారు.

# నీటి సమస్యను అధిగమిద్దాం

హిందూపురం టౌన్ ఏప్రిల్ 21 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ డి.ఈ రమేష్ కుమార్, కమిషనర్ శ్రీనివాసులు

వేసవికాలం దృష్టిలో ఉంచుకొని పట్టణంలో నీటి సమస్య రాకుండా అందరూ కలిసికట్టుగా పనిచేసి నీటి సమస్యను అధిగమిద్దామని హిందూపురం మున్సిపల్ చైర్మన్ డి ఈ రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు అన్నారు. హిందూపురం మున్సిపల్ కార్యాలయం లోని కమిషనర్ చాంబర్లో నీటి సమస్య, పన్నుల చెల్లింపుపై సచివాలయ సిబ్బందితో ఏర్పాటుచేసిన రివ్యూమీటింగ్‌లో మున్సిపల్‌చైర్మన్ మాట్లాడుతూ పట్టణంలో ఎక్కడ లీకేజీలు లేకుండా నీటి వృత్తాన్ని అరికట్టాలని అదేవిధంగా అన్ని ప్రాంతాలకు సమయానుకూలంగా మీరు అందించాలని సిబ్బందిని ఆదేశించారు దాంతోపాటు సకాలంలో మున్సిపాలిటీ పనులు చెల్లించే విధంగా అందరూ పనిచేయాలని సూచించారు. పన్నులు పాత బకాయిలకు సంబంధించి 50 తగ్గింపు, పన్నులో ఐదు శాతం రాయితీ కల్పిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి శాఖలో పనులు చెల్లించే విధంగా అందరూ పనిచేయాలని ఆదేశించారు.

# ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం

కళ్యాణదుర్గం రూరల్ ఏప్రిల్ 21 ప్రభాతవార్త



ప్రజా సమస్యల కార్యక్రమంలో ప్రజల సమస్యలును వింటున్న ఆర్డీవో జీ వసంత బాబు

కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం లో సోమవారం రోజున ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు శిబిళిలీ (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసల్ సిస్టమ్) కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి జీ వసంత బాబు, డివిజనల్ స్థాయి అధికారులు మరియు కార్యాలయపు సిబ్బంది పాల్గొనడమైనది. కార్యక్రమంలో భాగంగా రెవెన్యూ డివిజనల్ అధికారి వారు ప్రజా సమస్యలను త్వరితగతిన పూర్తి చేయవలసిందిగా డివిజన్ స్థాయి అధికారులకు మరియు మండల స్థాయి అధికారులకు సూచనలు ఇవ్వడం జరిగినది.

# లేపాక్షిలో జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

**-బైకును ఢీకొన్న కారు -లేపాక్షి వాసికి తీవ్రగాయాలు**

లేపాక్షి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:



ప్రమాదం జరిగిన దృశ్యం

మండల కేంద్రానికి సమీపంలోని జాతీయ రహదారిపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో లేపాక్షికి చెందిన ఓబులేసు అనే వ్యక్తికి తీవ్ర గాయాలైనట్లు లేపాక్షి పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. సోమవారం ఉదయం లేపాక్షికి చెందిన ఓబులేసు అనే వ్యక్తి పొలం పనులకు వెళ్లేందుకు ద్విచక్ర వాహనంపై జాతీయ రహదారిని దాటుతున్న సమయంలో హిందూపురం నుండి బెంగళూరు వైపు వెళుతున్న ఓ కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ఈ సంఘటనలో లేపాక్షికి చెందిన ఓబులేసు అనే రైతు తీవ్ర గాయాలకు గురయ్యాడు. ప్రమాద సంఘటన చూసిన కొందరు హుటాహుటిన అక్కడకు చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. విషయం తెలిపిన వెంటనే అంబులెన్స్ వాహనం సంఘటనా స్థలానికి చేరుకుని బాధితున్ని హిందూపురం ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేంద్ర తెలిపారు.

# మహిళ అదృశ్యం.

డి.హీరేహాళ్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:



లలితమ్మ ఫైల్‌ఫోటో

మండలంలోని చెర్లోపల్లి గ్రామానికి చెందిన లలితమ్మ(38) ఆదివారం సాయంకాలం నుండి కనబడలేదని భర్త నాగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన మరిన్ని వివరాల మేరకు ఆదివారం సాయంకాలం 5.30గంటల సమయంలో పొలంకి వెళ్ళి నీళ్ల కట్టడం వెళ్లి తిరిగి రాలేదన్నారు. ఈమెకు ఇద్దరు కూతుర్లు, ఒక కొడుకు ఉన్నట్లు ఎస్సై చెప్పారు. ఎవరికైనా ఈ మహిళ యొక్క ఆచూకీ తెలిస్తే ఎస్సై 9490109174, రూరల్ సీఐ 9440796825కి సంప్రదించాలని ఆయన కోరారు.

# ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

బత్తలపల్లి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త





చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న శివారెడ్డి ( ఫైల్ ఫోటో ) ఓబులేసు కొండలో శవాన్ని పరిశీలిస్తున్న ఏఎస్ఐ సోమశేఖర్ మూర్తి

మండలంలోని యర్రాయపల్లి సమీపాన ఓబులేసుకొండలలో పూలఓబయపల్లి గ్రామానికి చెందిన శెట్టిపల్లి శివారెడ్డి (43) చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై సోమశేఖర్, సోమశేఖర్ మూర్తి తెలిపారు. తాడిమర్రి మండలం పూలఓభయ్యపల్లి గ్రామానికి చెందిన శెట్టిపల్లి శివారెడ్డి ధర్మవరంలోని ఫర్టిలైజర్ షాపులో పనిచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఉగాది పండుగ నుండి మృతుడు కనిపించడం లేదని కుటుంబ సభ్యులు ధర్మవరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సోమవారం ఎర్రాయపల్లి గ్రామానికి చెందిన గొర్రెల కాపర్లు కొండలో దుర్వాసన వస్తుండడంతో అటుగా వెళ్లి పరిశీలించగా చెట్టుకు ఉరి వేసుకున్నట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఏఎస్ఐ సోమశేఖర మూర్తి తన సిబ్బందితో కొండలోకి వెళ్లి గ్రామస్తుల సాయంతో శవాన్ని పరిశీలించగా గత పది రోజుల క్రితం ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోందన్నారు. కుటుంబ సభ్యులకు సమాచారం అందించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఆత్మహత్యకు గల కారణాలు దర్యాప్తులో తెలియాల్సి ఉందన్నారు.

# బెట్టింగ్, మత్తు పదార్థాలకు బానిసై జీవితాన్ని నాశనం చేసుకోవద్దు

**ఆన్లైన్ బెట్టింగులు, గంజాయి పై తల్లిదండ్రులు నిఘా ఉంచాలి... ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి**

డి.హీరేహాళ్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:



విలేఖర్లతో మాట్లాడుతున్న ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి

డి.హీరేహాళ్ మండలంలోని యుత ఆన్లైన్ బెట్టింగ్, క్రికెట్ బెట్టింగ్, మట్కా, గంజాయి, పబ్జిగేమ్ ఇతర మత్తు పానీయాలపై యువత బానిసై ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి సూచించారు. ఈ నేపథ్యంలో మండల కేంద్రంలో ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ యువత ఎక్కువ ఆన్లైన్ బెట్టింగ్‌లకు పాల్పడుతూ ఈజీగా డబ్బులు వస్తాయనే ఆశతో లక్షల రూపాయలను బెట్టింగ్‌లో పోగొట్టుకుంటున్నారన్నారు. అలాంటి పరిస్థితి మన డి.హీరేహాళ్ మండలంలో రాకూడదని, దీనికి ప్రతి ఒక్కరూ కంకణ బద్దులై ఉండాలన్నారు. గంజాయికి యువత ఎక్కువగా బానిసై అనేక వ్యాధులకు గురిఅవుతూ ప్రాణాలను తీసుకుంటున్నారన్నారు. అలాంటి సంఘటన అనేకచోట్ల జరుగకుండా ఉండటానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు వారి పిల్లలు స్మార్ట్ మొబైల్ ద్వారా పబ్జిగేమ్స్ ఏమేమి చేస్తున్నారో వారిపై నిఘా ఉంచి ఇలాంటి బెట్టింగ్ ఇతర గంజాయి వ్యసనానికి పాల్పడితే అలాంటి వారిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తే వారికి కౌన్సింగ్ ఇచ్చి వారికి వాటి గురించి అవగాహన కల్పిస్తామన్నారు. ఆదివారం రోజు హిందూపురంలో ఇలా ఓ యువకుడు బెట్టింగ్ భూతానికి భలై పోయాడని, అలా ఎవరూ కూడా తమ పిల్లలను కోల్పొవద్దని తెలిపారు. ఎవరైనా ఇలాంటి వాటికి బానిసలై ఉండే వారిని పోలీస్ స్టేషన్‌కు సమాచారం తెలిపితే వారికి కౌన్సిలింగ్ ఇస్తామన్నారు.

# నేడు సాధారణ సర్వసభ్య సమావేశం

డి.హీరేహాళ్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:

డి.హీరేహాళ్ మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో నేడు సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ దాస్‌నాయక్ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నేడు ఉదయం 11గంటలకు ఈ సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశానికి అధికారులు, కోఆప్షన్ సభ్యులు, గ్రామ పంచాయితీ సర్పంచులు, ప్రజా ప్రతినిధులు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

# రోజువారి వ్యాయామం ప్రాముఖ్యత గురించి తెలియజేస్తున్న సిడిపిఓ సరస్వతి

తాడిమర్రి ఏప్రిల్ 21 ( ప్రభాతవార్త)



కార్యక్రమంలో మాట్లాడుతున్న సిడిపిఓ సరస్వతి

మండల పరిధిలోని పుల్లా నారాయణ పల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో ఈనెల 8 నుండి 22 వరకు జరుగు 7వ పౌష్టికాహార పక్షోత్సవం కార్యక్రమానికి హాజరైన సిడిపిఓ సరస్వతి మాట్లాడుతూ కమ్యూనిటీ స్పోర్ట్స్ ఈవెంట్ శారీరక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి రోజువారీ వ్యాయామం ప్రాముఖ్యత గురించి అంగన్వాడీ కేంద్రానికి వచ్చిన ప్రతి ఒక్కరి చేత వ్యాయామం చేయించాలని వ్యాయామం యొక్క ప్రాముఖ్యత తెలియజేయాలని వివరించారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లలితమ్మ అంగన్వాడి కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు

# సరస్వతి విద్యా మందిరంలో శిశు వికాస శిబిరం ముగింపు

కళ్యాణదుర్గం టౌన్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:



శిశు వికాస ముగింపు శిబిరంలో మాట్లాడుతున్న వక్తలు

పట్టణంలోని సరస్వతి విద్యా మందిరంలో శిశు వికాస శిబిరం ముగింపు కార్యక్రమంలో భాగంగా శిశువుల తల్లిదండ్రులకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రధాన చార్యులు కరణం తిరుమల రావు మాట్లాడుతూ అమ్మానాన్నలు, గురువులే చిన్నారులకు ఆదర్శమూర్తులని, విదేశీ సంస్కృతి ప్రభావం కారణంగా జీవన మూల్యాలు క్షీణిస్తున్నావని, ఈ పరిస్థితుల్లో జీవనవిలువల నిర్మాణమునకు కావలసిన సంస్కారాలను రాబోవు తరాలకు అందించాల్సిన బాధ్యత తల్లిదండ్రులది, అందించాల్సిన బాధ్యత తల్లిదండ్రులదని, ఉపాధ్యాయులదే నని, శిశు వికాస శిబిరంలో మూడు నెలలు శిశువులకు ఆటల ద్వారా, పాఠశాల ద్వారా, కథల ద్వారా అందించిన సంస్కారములు వారి శారీరక, మానసిక, ఆధ్యాత్మిక వికాసానికి తోడ్పడేవేనని అన్నారు. పాఠశాల కార్యదర్శి రామమోహనగుప్త మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల వికాసానికి అవసరమైన అన్ని వ్యవస్థలు కల్పించామని, విలువలతో కూడిన విద్యా బోధన సరస్వతి విద్యా మందిరం పాఠశాలలో నేర్పబడునని అన్నారు. సహకార్యదర్శి శ్రీనివాస మూర్తి మాట్లాడుతూ పిల్లలలో అనుకరణ శక్తి ఉంటుందని, వారు తల్లిదండ్రులను చూసి నేర్చుకుంటారని కావున ముందు తల్లిదండ్రులు కూడా ఆదర్శంగా ఉండాలని అన్నారు.

# ద్విచక్ర వాహన దారులు రోడ్డు నియమ నిబంధనలు పాటిచాలి...సీఐ

రాయదుర్గం రూరల్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:



ద్విచక్ర వాహనాలు తనిఖీలు చేస్తున్న సీఐ జయనాయక్

ద్విచక్ర వాహన దారులు ప్రయాణించేటప్పుడు రోడ్డు నియమ నిబంధనలు తప్పక పాటించాలని సీఐ జయ నాయక్ సూచించారు. పట్టణ సమీపంలోని మొలకాల్మూరు రోడ్డులో ద్విచక్ర వాహనాలను ఆయన సోమవారం తనిఖీ చేపట్టారు. రికార్డులు సక్రమంగా లేని మోటర్ వాహనాలను తనిఖీ చేసి అపరాధ రుసుము విదించారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనాల్లో ట్రిపుల్ రీడింగ్ వెళ్తున్న వారిని నిలిపి వారికి అవగాహన కల్పించారు. వాహన దారులు తప్పక లైసెన్సులు కలిగి ఉండాలని, హెల్మెంట్లు ధరించాలని, ఆర్ బుక్స్‌లు ఉండాలన్నారు. లేని పక్షంలో అలాంటి వాటిని సీజ్ చేసి స్టేషన్‌కు తరలిస్తామన్నారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యంత్రంలో పడి కూలికి తీవ్ర గాయాలు

రాయదుర్గం రూరల్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:

వంటమార్పిడి యంత్రంలోపడి గణేష్ అనేకూలికి తీవ్ర గాయాలైయ్యాయి. సోమవారం మండలంలోని వడ్రవన్నూరు గ్రామంలో హనుమంతు అనే రైతులు వేరుశెనగ పంట నూరుపిడి చేస్తుండగా డిఎన్ఎల్ గ్రామానికి చెందిన గణేష్ అనే యువకుడు ప్రమాదవశాత్తు మిషన్‌లోకి జారిపడి కుడికాలు విరిగిపోవడంతో తీవ్రగాయాలుపాలయ్యాడు. సహకూలీలు స్పందించి గాయపడినయువకున్ని రాయదుర్గంప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. చికిత్స అనంతరం మెరుగైనవైద్యంకోసం అనంతపురం ఆసుపత్రికితరలించినట్లు తెలిపారు.

# ప్రతి ఒక్కరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

**-జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**

పుట్టపర్తి (కలెక్టరేట్), ఏప్రిల్ 21, ప్రభాతవార్త



అధికారులను ఉద్దేశించిమాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

జిల్లాలో ప్రతి ఒక్కరినీ నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ టీఎస్.చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.



హాజరైన సంబంధిత శాఖల అధికారులు

సోమవారం స్థానిక కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో విజిఆర్ఎస్ కార్యక్రమానంతరం ఉల్లాస్ కార్యక్రమం కింద జిల్లా స్థాయి కమిటీ కన్వర్జేన్స్ సంబంధించిన పలు అంశాలను జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉల్లాస్ కార్యక్రమం కింద స్వయం సహాయక బృందం (ఎస్.హెచ్.జి) సభ్యులు, వంటవారు, సహాయకులు, ప్రభుత్వ రాత్రి వాచ్మెన్, ప్రభుత్వ సహాయక పాఠశాలలు, అంగన్వాడీ సహాయకులు/ ఆయాలు మరియు ఎన్ఆర్ఈజిఎస్ కార్మికులలో క్రియాత్మక అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత మరియు డిజిటల్ అక్షరాస్యత సాధించడంపై దృష్టి సారించి ఈ కార్యక్రమం విమాత్నంగా అమలు చేయబడుతోందన్నారు. 202526లో జిల్లాలో మొత్తం 33 749మందికి సాక్షరత తీసుకురావాలని లక్ష్యం నిర్దేశించడం జరగగా, అందుకు అనుగుణంగా లక్ష్యాన్ని చేరుకునేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కొన్నిచోట్ల మహిళలు సంతకం పెట్టలేని పరిస్థితి ఆయా సంఘాల్లో ఉందని, వారు సంతకం పెట్టేలా, చదవగలిగేలా చూడాలన్నారు. ఉల్లాస్ కార్యక్రమం కింద ఈనెల 16వ తేదీ నుంచి ఆరు రోజులపాటు సర్వే మొదలు పెట్టి నిరక్షరాస్యులను గుర్తించాల్సి ఉందని, సర్వే చేపట్టడంపై దృష్టి పెట్టాలన్నారు. మే 5వ తేదీ నుంచి సెప్టెంబర్ వరకు అక్షరాస్యత నేర్పించే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ విజయ సారథి , పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి, డిఆర్‌డిఏ పిడి నరసయ్య, అడల్ట్ ఎడ్యుకేషన్ డిడి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదుదారులకు న్యాయం జరిగే విధంగా చూస్తాం - జిల్లా ఎస్పీ వి.రత్న

పుట్టపర్తి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త



ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్నజిల్లా ఎస్‌పి వి.రత్న

ఫిర్యాదులపై చట్టపరిధిలో విచారణ జరిపి తగు సమయంలో బాధితులకు న్యాయం చేస్తామ ని జిల్లా ఎస్పీ వి.రత్న తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాల యంలోని కాన్ఫరె న్స్ హాల్లో శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి.రత్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో పాల్గొని 70 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయిలో చట్ట ప్రకారం విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఫిర్యాదులకు సత్వరమే న్యాయం జరిగే విధంగా చూడాలని ఎస్పీ ఆదేశించారు. ఈ "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ" కార్యాక్రమంలో కుటుంబ కలహాలు భూ సమస్యలు , సైబర్ మోసాలు ,ఉదోగం ఇప్పిస్తానని మోసాలు, ఆస్థి పంపకాలలు వంటి వాటిపై ఫిర్యాదులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు, మహిళా పిఎస్ డిఎస్పి ఆదినారాయణ, పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

# డిప్యూటీ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ పావని

అనంతపురం ఏప్రిల్ 21 ప్రభాతవార్త



కమీషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తున్న డిప్యూటీ కమిషనర్ డాక్టర్ పావని

నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ గా డాక్టర్ డి. పావని నూతన బాధ్యతలు స్వీకరించారు. సోమవారం నగర పాలక సంస్థ కమిషనర్ బి బాలస్వామిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, రాజమండ్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కమిషనర్ (ఎఫ్ఏసి) చింతలపూడి నగర పంచాయతీ నుండి అనంతపురం నగరపాలక సంస్థకు బదిలీ అయ్యారు. అధికారులు సిబ్బంది ఆమెకు స్వాగతం పలికారు.

# చోరీ కేసులో నిందితులకు మూడు సంవత్సరాలు జైలు శిక్ష,

**- 1000 రూపాయలు జరిమానా**

కొత్తచెరువు ఏప్రిల్ 21 ప్రభాతవార్త.

రెండు చోరీ( బంగారు నగదు) కేసులలో నిందితులకు పుట్టపర్తి జేఎఫ్‌సీఎం కోర్టు మెజిస్ట్రేట్ కే.రాకెష్ మూడు సంవత్సరాలు జైలు శిక్ష , వేయి రూపాయలు జరిమానా విధించారని కొత్తచెరువు అప్గ్రేడ్ పోలీస్ స్టేషన్ ఇంచార్జ్ సీఐ బి.ఎన్.సురేష్ తెలిపారు. కొత్తచెరువు అప్గ్రేడ్ పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెంబర్ 62/2021 సీసీ ,నెంబర్ 86/22 మరియు క్రైమ్ నెంబర్ 70/2021 సీసీ నెంబర్ 87/22 యుఎస్ 457,380 ఆర్/డబ్ల్యూ 34 ఐపిసి కేసులో నీ ధర్మవరం మండలం ఉప్పునే సిన పల్లి గ్రామానికి చెందిన భీమనేని అమర్నాథ్ నాయుడు కొత్తచెరువు మండలం వేములేటి పల్లి గ్రామంలో మరక ముత్యాలప్ప ఇంట్లో మూడు తులాల బంగారు ,లక్ష రూపాయలు నగదు చోరీ చేయడం జరిగిందన్నారు. అలాగే మామిళ్ళ పల్లి కుంట క్రాస్ లో సి.వెంకటలక్ష్మి గృహంలో 7.5 గ్రాముల బంగారు 40,000 నగదు ను చోరీ చేసిన కేసులో మూడు సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష మరియు 1000 రూపాయలు జరిమానా విధించినట్లు తెలిపారు. ఈ కేసులో ప్రధానంగా ముద్దాయికి శిక్ష పడేలా ఏపీపీ మైలా బాబు రాజేంద్రప్రసాద్, కోర్టు కానిస్టేబుల్ ఎస్ .చంద్రనాయక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి .ఎన్ .సురేష్ ప్రధాన భూమికవహించినట్లు తెలిపారు.

04ATP21_04ATP21.qxd 21-04-2025 PM 10:55 Page 1



# నిరుపేదలకు గొప్ప వరం సీఎం సహాయ నిధి..!
## ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి

మడకశిర టౌన్ ఏప్రిల్ 21 ప్రభాతవార్త,

కూటమి ప్రభుత్వం నుంచి అందించే ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు గొప్ప వరం లాంటిదని టిటిడి బోర్డు మెంబర్, ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు పేర్కొన్నారు, మడకశిర పట్టణం లోని ఆర్ అండ్ బి విశ్రాంతి భవనంలో 9 మంది లబ్ధిదారులకు ఐదు లక్షల రూపాయలు విలువ చేసే ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి చేతుల మీదుగా నిరుపేద కుటుం బాలకు అందజేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మె ల్సీ గుండుమల తిప్పేస్వామిలు మాట్లాడుతూ: మడకశిర నియోజకవర్గంలో దరఖాస్తు చేసుకొన్న నిరుపేద వారందరికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఆర్థిక సాయంను అందిస్తున్నామన్నారు. ఇప్పటికి చాలామంది కుటుం బాలకు ఆర్థిక సాయంను కోట్ల రూపాయల్లో అందించామన్నారు. ఆసుపత్రు ల్లో చికిత్స పొంది ఇంటికొచ్చిన వారికి కూట మి ప్రభుత్వం అందించే ఈ ఆర్థిక సాయం ఎంతగానో వారి కుటుంబానికి భరోసాగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, కౌన్సిలర్లు నరసింహారాజు, వైస్ చైర్మన్ వెంకట



నిరుపేదలకు సీఎం సహాయ నిధి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,

లక్ష్మమ్మ,సుభద్ర నాగేంద్ర, ఉమాశంకర్, విక్రమ్,హనుమంతు, శ్రీనివా సులు, సీనప్ప, బలరాం, పార్వతమ్మ, సత్యసాయి జిల్లా మైనార్టీ అధ్యక్షుడు భక్తర్, తెలుగు యువత నాయకుడు తిమ్మరాజు , నాయకులు , కార్యకర్తలు ,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్య, చిత్తశుద్ధితోనే మంచి జీవితం
## కళాశాల విద్యార్థులకు ప్రభుత్వ విప్ కాలవ ఉద్బోద.

రాయదుర్గం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:

లక్ష్య, చిత్త శుద్ధితో సమాజంలో మంచి జీవితాన్ని అనుభవిం చగలరని విద్యార్థి లోకానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఉద్బోధిం చారు. పట్టణ సమీపంలోని ప్రభు త్వ డిగ్రీ కళాశాల 44వ వార్షికోత్సవం సోమవారం కళాశాల ఆవర ణలో నిర్వహించారు. ఈ సభలో కాలవ మాట్లా డుతూ విద్యా ర్థులపై తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుని విద్యాల యాలకు పంపుతారన్నారు. సమాజంలో అత్యున్నత శిఖరాలు అధిరోహిం చాలని, గొప్ప వ్యక్తులుగా పేరు ప్రఖ్యాతలు గడించాలని ఆశిస్తా రన్నారు. వారి ఆశయాలు నెరవేర్చాలంటే వ్యక్తిగత క్రమశిక్షణ చాలా ఈవస రమని వివరిం చారు. చిన్నప్పటి నుండే ఎవరైతే సమాజంలో తాము ఒకరిమనే భావనతో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తారో చక్కగా రాణించ గలుగు తార న్నారు. విద్యా బుద్దులపట్ల శ్రద్ధా శక్తులు చూపడంతో పాటు సమాజిక స్పృహ ఆలవర్చుకోవాలన్నారు. మనిషి సంఘజీవని, సమాజంలో ప్రతి ఒక్కరితో కలిసిమెలసి జీవించాలన్నారు. విశాలమైన దృక్పథంతో సమాజ బాగోగుల్లో భాగస్వాములు కావాలన్నారు. అప్పుడే ఆలలోచన శక్తిలో మూర్పుతో కేవలం మానకోసమనే కాకుండా సమూజ బాగుకోసం పనిచేయ గలుగుతామన్నారు. అదే సంపూర్ణమైన జీవితమని ప్రభోదించారు. ఇటీవల స్మార్ట్ ఫోన్, టివిలకు యువత ఎక్కువ ఆకర్షితులై జీవితాన్ని నాశనం చేసుకొంటుండటం ఆందో ళన కలిగిస్తోందన్నారు. మరీ ముఖ్యంగా సీరియల్స్, సోషల్ మీడి యాతో కాలక్షేపం చేస్తూ ఎక్కువ సమయం వృథా చేస్తున్నారన్నారు. మీ బంగారు భవిష్యత్తుకు అవి ఏవిధంగాను ప్రయో జనం కాదన్న విషయాన్ని యువత, విద్యార్థులు గుర్తించాలని సూచించారు. సమాజ శ్రేయస్సే లక్ష్యంగా క్రమ శిక్షణతో నిత్యం పనిచేస్తూ వెళితే ఆశించిన ఫలితాలు వస్తాయన్నారు. జీవి తాన్ని మలుపుతిప్పే కీలకమైన దశలో క్షణికావే శాలకు పోకుండా ప్రశాం తంగా ఆలోచించాలన్నారు. సమాజ శ్రేయస్సుకోరే ఉత్తమ పౌరులుగా జీవిత



మాట్లాడుతున్న కాలవ శ్రీనివాసులు



మాట్లాడుతున్న కాలవ శ్రీనివాసులు

ంలో రాణించాలని ఆకాంక్షించారు. డిగ్రీ కళాశా ల అభివృ ద్ధికొ ఎప్పుడు తనవంతు సహకారం ఉంటుందన్నారు. అనంతపురం ఎంపి గా పనిచేసిన మొదట్లోనే అదనపు భవనాలకు, తరు వాత రాయదుర్గం ఎమ్మెల్యేగా ఎంపికైన తరువాత అద నపు గదులు, ఇండోర్ స్టేడియం, సిమెంట్ రోడ్డు, ఇతరత్రా అభివృద్ధి పను లు చేశానన్నారు. రెండోసారి రాయదుర్గం శాసనసభ్యులుగా ఎంపికైన తరు వాత అవసర మైన అదనపు సౌకర్యాల కల్పన కోసం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, పిఎస్ కోనా శశిధర్ దృష్టికి తీసుకెళినట్లు వివరించారు. దశలవారీగా వివిధ రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి హామీ నిచ్చా రన్నారు. పదవీ విరమణ పొందిన కళాశాల ప్రధాన అధ్యాపకులు కళాశాల అభివృద్ధిపై తగిన సూచ నలు ఇవ్వాలని కోరారు. అదరం కలిసి ఈ కళాశాల ను మరింత అభివృద్ధి వైపుకు తీసుకెళదామన్నారు. కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పోటీల్లో మెరుగైన ఫలితాలు పొందిన విద్యార్థినీ, విద్యార్థులకు కాలవ చేతుల మీదుగా బహుమతులు, మెమోంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీరామూర్తి, స్థానిక నేతలు మంజునాథగౌడ్, రాజు, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ అభ్యర్థులు,మెగా డీఎస్సీ నిరుద్యోగులకు వరం..! ఎమ్మెల్యే రాజు

మడకశిర టౌన్ ఏప్రిల్ 21 ప్రభాతవార్త,

ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కే దక్కుతుందని ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు, పట్టణంలోని ఆర్ అండ్ బి విశ్రాంతిభవనంలో సోమవారం ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మం త్రి నారా లోకేష్ చిత్రపటాలకు ఎమ్మెల్యే రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండు మల తిప్పేస్వామిలు. డీఎస్సీ అభ్యర్థులతో కలిసిపాలాభిషేకం చేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామిలు మాట్లాడుతూ: ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిజాయితీతో అమలు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చరిత్రలో మాట నిలబెట్టుకున్న ముఖ్య మంత్రిగా నిలిచిపోతారని వారు పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వం మెగా డీఎస్సీ అంటూ ఎన్నికల ముందు హామీ ఇచ్చి ఉపాధ్యాయ అభ్యర్థులకు ఆశలు కల్పించి, కానీ ఐదేళ్ల కాలంలో ఆ దిశగా చర్యలు చేపట్టకుండా నిరు ద్యోగులకు మోసం చేసిందన్నారు. ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం నిరు ద్యోగులకు మెగాడీఎస్సీ అమలు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన పది నెలల కాలంలోనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వడం నిరుద్యో గులకు గొప్ప వరం అన్నారు. డీఎస్సీ అభ్యర్థులు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలి



సీఎం చంద్రబాబు, విద్యా శాఖ మంత్రి లోకేష్ చిత్రపటాలకు పాలాభి షేకం చేస్తున్న ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

యజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్లు, కౌన్సిలర్లు, నరసింహ రాజు , వైస్ చైర్మన్ వెంకట లక్ష్మమ్మ ,సుభద్ర నాగేంద్ర, విక్రమ్, బలరాం, మేఘన,రమేష్, పార్వతమ్మ , శ్రీని వాసులు . సీనప్ప . హనుమంతు . సత్య సాయి జిల్లా మైనార్టీ అధ్యక్షు డు భక్తర్, తెలుగు యువత నాయకుడు తిమ్మరాజు,నాయకులు , కార్యక ర్తలు ,తదితరులు , పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కింద వేతనదారులు అందరూ పనులకు హాజరయ్యేలా చూడాలి
## - వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త

ఉపాధి హామీ పథకం కింద వేతనదారులు అందరూ ఉపాధి పనులకు హాజరయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ సంబంధిత అధికారు లను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఉపాధి హామీ పథకంపై డ్వామా పిడి, ఎంపిడిఒలు, ఏపిడిలు, ఏపిఎం, తదితర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనుల్లో ఎప్పటికప్పుడు పురోగతి చూపించాలని, కేటాయించిన లక్ష్యం మేరకు పనులను పూర్తి చేయాలన్నారు.

ఆయా మండలాలకు కేటాయించిన ఫారంఫండ్స్, పశువుల నీటి తొట్టెలు అన్నింటిని ఈ వారం చివరిలోపు పూర్తి చేయాలని ఆదేశించా రు. పల్లె వనాలు, అమృత్ సరోవర్, మినీ అమృత్ సరోవర్ పనులు, ఈశ్రామ్, సోలార్ రూఫ్ టాప్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్లు, సిసి రోడ్లు, బిటి రోడ్లు, సిసి డ్రైన్స్‌కు సంబంధించి పెండింగ్ వున్న వాటిని వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఆయా ఉపాధి పనులపై ప్రతిరోజు సమీక్ష నిర్వహిం చడం జరుగుతుందని, పనులను వేగవంతంగా చేపట్టాలని ఆదేశిం చారు. డ్వామా పిడి మాట్లాడుతూ కూలీల భద్రతా చర్యలకు సంబంధించి ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కింద 20 రూపాయలను, ప్రధాన



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన కింద ఏడాదికి 400 రూపాయల ప్రీమి యంను చెల్లించాలని, ఇందుకు సంబంధించి వేజ్ సికర్స్ ఫారంలను తీసుకోవాలని, ఈ నెలాఖరులోగా వాటిని అప్పగించాలని కలెక్టర్ పేర్కొ న్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డ్వామా పిడి సలీమ్‌బాషా, జెడ్‌పి సిఇఒ రామచంద్రారెడ్డి, పంచాయతీరాజ్ ఎస్ఇ జహీర్‌అస్లాం, డిపిఓ నాగరాజు నాయుడు, పశుసంవర్ధకశాఖ జెడి వెంకటస్వామి, హౌసింగ్ పిడి శైలజ, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీపోటీలకు ధర్మవరం క్రీడాకారుల ఎంపిక



రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన ఉష, నవ్య, శ్రీనివాసులు

ధర్మవరం,ఏప్రిల్ 21(ప్రభాతవార్త)

ధర్మవరం ఆర్డీటీ క్రీడామైదానంలో కబడ్డీలోశిక్షణ పొందుతున్న క్రీడా కారులు రాష్ట్రస్థాయి బీచ్ కబడ్డీ పోటీలకు ఎంపికై నట్టు కబడ్డీ కోచ్ పృథ్వీ తెలిపారు. ఆదివారం గుంతకల్లులో రైల్వే క్రీడామైదానంలో జరిగిన 12వ జిల్లా స్థాయికబడ్డీ పోటీలలో ఉష,నవ్య, శ్రీనివాసులు ప్రతిబ కనబరచి రాష స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్టు ఆయన తెలిపారు. ఎంపికైన క్రీడాకా రులు మే 2వ తేదీ నుంచి 5వతేదీవరకు కాకినాడలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటారన్నారు. ఎంపికైన క్రీడాకారులను ఆర్డీటీ ఏటీఎల్ శ్రీనివాసులు, కోచ్లు అభినందించారు.

# ఉమ్మడి అనంతపురం జిల్లా జడ్జిని మర్యాదపూర్వకంగా కలసిన కలెక్టర్ టి.ఎస్.చేతన్



జిల్లా జడ్జికి పూలమొక్క ను అంది స్తున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్

పుట్టపర్తి (కల్చరల్), ఏప్రిల్ 21, ప్రభాతవార్త

అనంతపురం జిల్లా జడ్జి ఈ.భీమారావుని శ్రీసత్యసాయి జిఆల్ల కలెక్టర్ టీఎస్.చేతన్ మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. సోమవారం సాయంత్రం అనంతపురం నగరంలోని జిల్లా కోర్టులో నూతనంగా జిల్లా జడ్జిగా బాధ్యతలు స్వీకరించిన ఇ.భీమారావుకు పూలమొక్కను అందించి స్వాగతం పలికారు.

# మాకేదైనా జరిగితే ఆ ముగ్గురిదే బాధ్యత
## ః బెదిరింపులపై ముగ్గురి మీద ఎమ్మార్పీఎస్ నాయకుల ఫిర్యాదు

యాడికి(తాడిపత్రి), ఏప్రెల్ 21, ప్రభాతవార్తః మా ఎమ్మార్పీఎస్ సంఘ సభ్యులకు ఏదైనా జరగరానిది జరిగితే గండికోట లక్ష్మణ్, కొమ్మా మహేశ్వర్‌రెడ్డి, యాడికి ఎమ్మార్వోలదే బాధ్యతని ఎమ్మార్పీఎస్ తాడిపత్రి నియోజకవర్గ కో ఇన్‌ఛార్జి పుల్లయ్య పోలీసులకు సోమవారం ఫిర్యాదు చేశాడు. యాడికిలోని కోనరోడ్డులో ఉన్న సర్వే నం. 513లోని ఆక్రమణలపై అధికారుల అలసత్వం చిలికి చిలికి గాలివానగా మారింది. గతంలో ఎన్‌జీవోలు అనుభవించుకుంటున్న స్థలం ఆక్రమణలకు గురైందని కొందరు క్రీడాకారులు, విశ్రాంత ఉద్యోగులు, జనసేన కార్యకర్తలు తహసీల్దార్‌కు ఫిర్యాదు చేయడం, మండల స్థాయిలో సర్వే నిర్వహించి ఒక సెంటు స్థలం ఆక్రమణకు గురైనట్లు సర్వే అధికారులు తేల్చడం, ఈ విషయంలో అధికా రులు ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా నాన్చడం విదితమే.ఈ విషయాన్ని ఉటంకిస్తూ అక్కడ సాగుతున్న అక్రమ నిర్మాణాలను ఆపాలంటూ ఎమ్మా ర్పీఎస్ నాయకులు పుల్లయ్య, నరసింహులు, సూరి, కుళ్లాయప్ప, రామాం జినేయులు, శేఖర్ తదితరులు సోమవారం తహసీల్దార్ ప్రతాప్‌రెడ్డికి ఫిర్యా దు చేశారు. జిల్లా సర్వేయర్‌తో సర్వే చేయించి తదుపరి

నిర్ణయం తీసుకుంటామని తహసీల్దార్ వారికి తెలిపారు. ఈ ఫిర్యాదు చేసిన కొద్దిసేపటికే తన సహచరుడు నరసింహు లుకు గండికోట లక్ష్మణ్ ఫోన్ చేసి అర్జీ ఇచ్చిన విషయంపై మాట్లాడుతూ అందులో నా ప్రమేయం ఉండేది తెలియదా ..మీరు యాడికిలో ఎలా తిరు గుతారో చూస్తానం టూ.



ఎస్పైకి ఫిర్యాదు చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు

.తనను నరికితే ఈ సమస్యపైన ఇంకొకరు ముందుకు రాకుండా ఉంటారంటూ బెదిరించాడని పుల్లయ్య పోలీసుల కు ఫిర్యాదు చేశాడు. తన అనుచరులతో కర్రలు తీసుకొని మా ఆరు మంది పేర్లు అడుగుతూ కుంట, మెయిన్ రోడ్డు, కోనరోడ్డులో తిరుగుతూ మాపై దాడిచేయడానికి ప్రయతి ్నంచాడని పుల్లయ్య తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. నాతో పాటు మా సంఘ సభ్యులకు ఏదైనా జరిగితే రౌడీషీటర్ లక్ష్మణ్, కొమ్మా మహేశ్వర్‌రెడ్డి, ఎమ్మా ర్వోలదే బాధ్యతని, మా ఫిర్యాదును పరిశీలించి తగిన న్యాయం చేయాలని ఎస్పై వెంకటరమణకు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రాజారత్నం, శివుడు, ఆది, గాంధీ, వెంకట్రాముడు,చినరాముడు తదితరులు పాల్గొన్నారు.

# పేదవారు ఇచ్చిన అర్జీలకు గౌరవం ఇచ్చి తగిన పరిష్కారం చూపించాలి
## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త

పేదవారు ఇచ్చిన అర్జీలు చాలా పవిత్రమైనవని, అర్జీలకు గౌరవించి తగిన పరిష్కారం త్వరితగతిన చూపించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ రూమ్, ప్రజా సమస్యల పరిష్కార వేదిక సిబ్బందితో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ సమస్యల పరిష్కారం తగిన విధంగా లేదని, సరైన ప్రణాళిక ప్రకారం అర్జీలను ఎవరికి రాశామో ఆ అధికారికే వెళ్లేలా చూడాలన్నారు. తాను క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్ళినప్పుడు ఇచ్చిన అర్జీలు, చాంబర్ వద్ద ఇచ్చిన అర్జీలను పిజిఆర్ఎస్‌లో ఈఫైల్ చేసి ఎక్కించాలని, వాటికి ఈ ఫైల్ నెంబర్ ఇవ్వాలన్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్ సభ్యులు, పీజిఆర్ఎస్ సిబ్బంది ఒక వ్యవస్థ ఏర్పాటు చేసుకొని సమ స్యకు పరిష్కారం ఇవ్వాలన్నారు. వచ్చిన అర్జీకి సంబంధించి ఏ అధికారికి ఎండార్స్ చేసామో ఆ అధికారికి పంపించాలని, దీనిని రోజు ఫాలప్ చేయాలన్నారు.

వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కారం చేయాలన్నారు. వచ్చే వారం జిల్లాలోని అన్ని నియోజకవర్గ కేంద్రాల అధికారులు, ఆయా శాఖల నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ఇందుకు అధికారులంతా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలియచేశారు. ఈ సమావేశంలో సిపిఓ అశోక్‌కుమార్, జిల్లా వ్యవసాయాధికారి ఉమా మహేశ్వరమ్మ, డిటిసి వీర్రాజు, పిజిఆర్ఎస్ తహశీల్దార్ వాణిశ్రీ, కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ రూమ్, పిజిఆర్ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాయలసీమ ఉద్యమానికి సోషల్ మీడియా వేదికగా స్పందించాలి
## - పాలకులను ప్రశ్నించకపోవడం వల్లే సీమ వెనుకబడింది
## - రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ అధ్యక్షులు నాగార్జున రెడ్డి వెల్లడి

అనంతపురం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త బ్యూరో

పాలకులను ఎప్పటికప్పుడు ప్రశ్నించకపోవడం వల్లే రాయలసీమ వెనుకబడిందని, కరువు పరిస్థితులు వస్తున్నాయని రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షులు నాగార్జున రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. రాయ లసీమ సమస్యలపై స్పందించాలని, రాయలసీమ ఉద్యమానికి సోషల్ మీడి యా వేదికగా యువత, విద్యార్థులు స్పందించాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఏఐఎస్ఏ) ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీలోని "ఫార్మసీ సెమినార్" హాల్‌లో సోమవారం "రాయలసీమ కరవునీటి సవాల్లు, పరిష్కార మార్గాల సాధ్యాసాధ్యాల" పై సదస్సు జరిగింది. విద్యార్థులతో నిర్వహించిన సదస్సుకు విశిష్ట అతిథిగా పాల్గొన్న రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు తిప్పిరెడ్డి నాగార్జున రెడ్డి గారు మాట్లాడుతూ.. రాయలసీమ ప్రాంత కరవుపై అనునిత్యం మొసలికన్నీరు కార్చే రాయలసీమ ప్రాంత నాయకులు రాని వర్షాలు కురిపిస్తామని "మేఘమధనం" చేయడం, నీళ్లే లేని సీమలో రెయిన్ కన్నులతోను, ట్యాంకర్లతోను రాయలసీమ ప్రాంత రైతుల పంటలకు నీళ్లు అందించి పంటలు పండిస్తామని పనికిమాలిన పథకాలను మన పాలకులు సీమలో ప్రయోగం చేయడాన్ని కూడా మన రాయలసీమ ప్రాంత ప్రజలుగా మనము ఏ రోజు ప్రశ్నించడం లేదు అన్నారు. అలా రాయలసీమ ప్రాంత ప్రజలు ప్రశ్నించడం లేదు కాబట్టి మన రాయలసీమ ప్రాంతానికి తీరని ద్రోహాలు నేటికి చేస్తూనే ఉన్నారు అని ఆందోళన చేశారు. తెలుగు రాష్ట్రాల్లో ఉన్న మన ముఖ్యమంత్రులు సిద్దేశ్వరం దగ్గర క్రిష్ణనదిపై కేంద్రం నిర్మిస్తున్న నేషనల్ హైవే లో బాగంగా తీగెల వంతెన నిర్మాణం బదులుగా బ్రిడ్జ్ కమ్ బ్యారేజీ నిర్మించాలని ఈ రోజుకు కోరక పోగా కర్ణాటక రాష్ట్రంలో నిర్మిస్తున్న అప్పర్ భద్ర నిర్మాణాన్ని మన పాలకులు ఆపలేక పోవడంతో రాయలసీమ పశ్చిమ ప్రాంతానికి జీవనాధారమైన హెచ్ ఎల్ సి,ఎల్ ఎల్ సి ఆయకట్టు పూర్తిగా ఎడారి కాబోతోంది అన్నారు .ఇప్పుడు



సదస్సులో మాట్లాడుతున్న నాగార్జున రెడ్డి

కూటమి ప్రభుత్వం 53వేల ఎకరాల అమరావతి రాజధాని ప్రాంతంలో మరో 44వేల ఎకరాలకు విస్తరింప చేసి మరోసారి నిర్బంధ అభివృద్ధి కేంద్రీకరణ కోసం రాయలసీమ ఉత్తరాంధ్ర ప్రాంతాలకు తీవ్ర మైన అన్యాయము చేస్తు న్నారు అన్నారు. గోదావరిబనకచర్ల అనుసంధానం చేస్తామ్ రాయలసీమ శశ్యసామలం చేస్తామని చెప్పే ఈ ప్రభు త్వం కేంద్రంలో కీలకమైన భాగస్వా మ్యం ఉన్నప్పుడు రాయలసీమ ప్రాం తంలో ఉన్న తుంగభద్ర కృష్ణా నదులపైనే ప్రాజెక్టులను చంద్రబాబు నాయు డు నిర్మించవచ్చు కదా ఆయన నిలదీశారు. ఈ రోజు విద్యార్థుల శక్తి మేల్కొ నకపోతే మన రాయలసీమ ప్రాంతంలో ఉన్న రైతాంగం సర్వనా శము అవుతుంది,, సోషియల్ మీడి యా పవర్ ను రాయల సీమ ఉద్యమా నికి ఉపయోగి ంచా లని విద్యార్థుల కు విజ్ఞప్తి చేశా రు. ఎందుకంటే ఈ మద్య కాశినాయన జ్యోతి క్షేత్రాన్ని ఈ ప్రభుత్వ అధికారులు కూల్చి వేసిన వ్పుడు నేను వెంటనే సోషియల్ మీడియా వేదికగా స్పందిస్తూ ఎంత భూములలో కాశినాయన జ్యోతి ఆశ్రమం ఉందో అంత అటవీశాఖ భూమికి బదులుగా నా స్వంత భూమిని ఇవ్వడానికి సిద్ధం అని నేను పెట్టిన పోష్టు ఏకంగా 698 మంది షేర్ చేయడంతో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న చాలామంది నాకు ఫోన్లు చేసి ఏ రాజకీయ నాయకుడు కూడా మీ మాదిరిగా స్పం దించలేదు కాబట్టి మీ వెనుక మేము కూడా ఉన్నాం అంటూ విపరీతంగా వైరల్ చేయ డంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దిగివచ్చి కాశినాయన జ్యోతి ఆశ్రమాన్ని పునర్ని ర్మాణం చేయడం జరుగుతోందని ఆయన విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ యాక్షన్ ప్లాన్ క్రింద 604 యూనిట్లు పంపిణీకై ప్రణాళికలు సిద్ధం చేయండి - జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్

పుట్టపర్తి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

2025-26 ఆర్థిక సంవత్సరమునందు జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎస్సీ లబ్ధిదారులకు 604 యూనిట్లు పంపిణీ చేయడానికి ప్రణా ళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు ప్రత్యేక డిసిసి అధిఆకరులు, బ్యాంక్ అధికారులతో, వివిధ శాఖల అధికారు లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎస్‌సి కార్పొరేషన్ ఆన్‌లైన్ రుణ దరఖాస్తులను ఆహ్వానించడం జరుగుతున్నద న్నారు. మన జిల్లాలో 604 యూనిట్లు ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా ప్రణాళి కలు అమలు చేయుచున్నామని, అర్హులైన లబ్ధిదారుల ఎంపిక చేయాలని ఆదేశించడం జరిగిందని తెలిపారు. 2514 లక్షల రూపాయలు విలువలతో యూనిట్లు అందజేయడానికి ఆమోదం తెలిపి ఉన్నామని తెలిపారు. రొద్దం తనకల్లు మండలాల్లో కరువు మండలాలను గుర్తించారు 202425 రబి సీజన్ సం వత్సరమునకు గాను రొద్దం కరువు మండలంగా, తనకల్లు ను మద్యస్థ కరువు మండ లంగా విపత్తు నిర్వహణ సంస్థ ప్రకటించిందని తెలిపా రు పై రెండు కరువు మండల రైతులకు రీ షెడ్యూల్ చేయాలని ఆదేశించారు.



అధికారులను ఉద్దేశించి మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

2024-25 సంవత్సరంలో రబీ సీజన్లో నష్టపోయిన రైతులను వివరా లను సేకరించి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో ఎల్డీఎం రమణ కుమార్, పిడి నర్సయ్య, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు, బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం పెరిగేనా..?
## - రేపు పదో తరగతి పరీక్షల ఫలితాలు విడుదల - జిల్లా విద్యాశాఖలో తీవ్ర ఉత్కంఠ

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త

ఈనెల 23వ తేదీ పదో తరగతి పరీక్షల ఫలితాలు విడుదల కానున్నాయి. అయితే గత ఏడాది కంటే ఈ ఏడాది ఉత్తీర్ణత శాతం పెరుగుతుందా? లేదా ? అన్నది జిల్లా విద్యాశాఖలో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. అనంతపురం జిల్లాలో 2024-25 విద్యా సంవత్సరంలో 32,803 మంది పదో తరగతి విద్యార్థులు ఉన్నారు. మార్చి 17వ తేదీ నుండి ఏప్రిల్ 1 తేదీ వరకు పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జరిగాయి. అలాగే రెగ్యులర్ పరీక్షలతోపాటు జరిగిన ఓపెన్ స్కూల్ పదో తరగతి పరీక్షలకు 1111 మంది విద్యార్థులు హాజర య్యారు. అలాగే మార్చి 1 నుండి 15 వరకూ జరిగిన ఓపెన్ ఇంటర్ పరీక ్షలకు 2980 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈనెల మూడు నుండి తొమ్మిది వరకు పదో తరగతి రెగ్యులర్, ఓపెన్ స్కూల్ పదో తరగతి స్పాట్ వాల్యూషన్ జరిగింది. అయితే గత ఏడాది పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 80.95 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఓపెన్ స్కూల్ పదో తరగతి ఫలితాల్లో 67 శాతం ఉత్తీర్ణత సాధించారు. పదో తరగతి పరీక్షల ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం పెంచడానికి గత డీఈవో బి.వర లక్ష్మి ప్రత్యేక ప్రణాళికలు తయారు చేశారు. అయితే ఈ డీఈఓ చిత్తూరు జిల్లాకు బదిలీ అయ్యారు. నూతన జిల్లా విద్యాశాఖ అధికారిగా ఎం.ప్రసాద్ బాబు గత ఏడాది అక్టోబర్ 27న బాధ్యతలు స్వీకరించారు. నూతన డీఈవో కూడా పదో తరగతి పరీక్షల ఫలి తాల ఉత్తీర్ణత శాతం పెంచడానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. అందు లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో వందరోజుల యాక్షన్ ప్లాన్ తయారు చేసి అమలు చేశారు. డీఈవో కూడా నిత్యం హైస్కూల్స్ తని ఖీలు చేసి పదోతరగతి విద్యా ర్థులకు సలహాలు, సూచనలు ఇ చ్చారు. జిల్లా విద్యా



పరీక్షలు రాస్తున్న విద్యార్థులు (ఫైల్‌ఫోటో)

శాఖ అధికా రిగా తనకు అనుభవం లేకపో యినప్పటికీ పదవ తరగతి పరీక్ష లను, ఓపెన్ స్కూల్ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించడానికి గ‌ట్టి చర్యలు తీసుకున్నారు. ఈ నెల 23వ తేదీ పదోతర గతి పరీక్షల ఫలి తాలు విడుదల కానున్నాయి. అయితే బుధవారం విడుదల అయ్యే ఫలితాల్లో గత ఏడాది కంటే ఉత్తీర్ణత శాతం పెరుగుతుందా..? లేదా..? అన్నది జిల్లా విద్యాశాఖలో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. అదేవిధంగా ఫలితాల ఆధారంగా ఆయా పాఠశాలల్లో పనిచేసే సబ్జెక్టు ఉపాధ్యాయుల పనితీరు కూడా తెలియ నుంది.

**ఉత్తీర్ణత శాతం పెరుగుతాదని ఆశిస్తున్నాం : డీఈఓ ఎం.ప్రసాద్ బాబు :** పదో తరగతి పరీక్షల ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం పెంచడానికి వందరోజుల యాక్షన్ ప్లాను అమలు చేయడం జరిగింది. జిల్లా కలెక్టర్, ఆర్జెడి ఆధ్వర్య ంలో అందరి సహకారంతో పరీక్షలను, స్పాట్ వ్యాల్యూషన్‌ను ప్రశాంతంగా నిర్వహించడం జరిగింది. గత ఏడాది కంటే ఈ ఏడాది పదో తరగతి పరీక్షల ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం పెరుగుతాదని ఆశిస్తున్నాము.